సాక్షి అనకాపల్లి

శుక్రవారం । 26 । జనవరి । 2024



ఇంటింటికీ కుళాయి

ప్రభుత్వ విప్ ధర్మశ్రీ చలిసింగం ఘాట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఇంటింటికీ కుళాయిలను ప్రారంభించారు. IIలో



పుస్తకావిష్కరణ

విశాఖ: ప్రొఫెసర్ షారోన్‌రాజు రచించిన సోషలాజికల్ పర్‌స్పెక్టివ్స్ ఆన్ టీచర్ ఎడ్యుకేషన్ పుస్తకాన్ని వీసీ ప్రసాదరెడ్డి ఆవిష్కరించారు.

వాతావరణం



అనకాపల్లి: రాగల అయిదు రోజులు ఆకాశం మేఘావృతమై ఉంటుందని ఆర్ఏఆర్ఎస్ వాతావరణ విభాగం శాస్త్రవేత్త ఎంజీఎస్ కుమారి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉష్ణోగ్రతలు గరిష్టంగా 29 నుంచి 29.2, కనిష్టంగా 23.8 నుంచి 24 డిగ్రీలు, తేమ 70 నుంచి 71 శాతం, గాలి వేగం గంటకు 8 కిలోమీటర్లు నమోదు కావచ్చని తెలిపారు.

న్యూస్‌రీల్

అట్టహాసంగా రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



పురుషుల కబడ్డీ పోటీలో తలపడుతున్న జట్లు

చోడవరం : రాష్ట్రస్థాయి మహిళలు, జిల్లా పురుషుల కబడ్డీ పోటీలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. చోడవరం మండలం అంకుపాలెంలో శ్రీ దుర్గాంబిక అమ్మవారి తీర్థ మహోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయి మహిళలు, పురుషుల కబడ్డీ పోటీలు నిర్వహించారు. ఈ రెండు విభాగాల్లో వేరువేరుగా పోటీలు మూడు రోజుల పాటు జరగనున్నాయి. రాష్ట్రం నలుమూలల 9 జిల్లాల నుంచి మహిళలు, పురుషులకు చెందిన 30 జట్లు ఇక్కడ ఈ పోటీల్లో తలపడుతున్నాయి. దుర్గాంబిక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్తులు పెద్దసంఖ్యలో వచ్చి క్రీడాకారులను భారీ ఊరేగింపు మధ్య అంకుపాలేనికి తీసుకెళ్లారు. అక్కడ ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన క్రీడా కోర్టుల ప్రాంగణంలో పోటీలను చోడవరం సీఐ శ్రీనివాసరావు ప్రారంభించారు. అంతకు ముందు క్రీడాకారులంతా దుర్గాదేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం, అనకాపల్లి, తూర్పుగోదావరి, కృష్ణ, కడప, గుంటూరు, చిత్తూరు జిల్లా నుంచి మహిళా జట్లు ఈ పోటీల్లో పాల్గొనున్నాయి. మొదటి రోజు గుంటూరు-కృష్ణ, విశాఖపట్నం-శ్రీకాకుళం జట్లు పోటీ పడ్డాయి. జిల్లా స్థాయి పురుషుల కబడ్డీ పోటీల్లో జిల్లా నలుమూల నుంచి 30 జట్లు పాల్గొన్నాయి.

జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలకు శిక్షణ



శిక్షణ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీసౌజన్య

అనకాపల్లి : రాజస్థాన్‌లోని మహావీర్ క్రీడామైదానంలో జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీలు జరగనున్నాయని ఏపీ టెన్నికాయిట్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.వి.ఎన్.వి. సత్యనారాయణ చెప్పారు. పోటీలకు హాజరయ్యే బాలబాలికల జట్లకు శిక్షణ శిబిరాన్ని జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాలలో గురువారం 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీసౌజన్య ప్రారంభించి మాట్లాడారు. 40వ జాతీయస్థాయి టెన్నికాయిట్ పోటీల్లో పాల్గొనే జట్లకు శిక్షకులుగా జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు పి.రమణరావు, కోచ్‌లు జి.రాజు, ఎల్.త్రిమూర్తులు, ఎన్‌సీసీ అధికారి జనార్దన్, వ్యాయామ ఉపాధ్యాయిని పూర్ణిమలు వ్యవహరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇన్‌చార్జి రాంబాబు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మద్యం అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా

- సెబ్ అధికారుల సమీక్షలో ఎస్పీ మురళీకృష్ణ



అనకాపల్లి: రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా జిల్లాకు ఇతర ప్రాంతాల నుంచి జరిగే అక్రమ మద్యం రవాణాను అరికట్టేందుకు స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. తన కార్యాలయంలో గురువారం ఎస్ఈబీ (సెబ్) అధికారులతో జరిగిన సమీక్షలో ఆయన మాట్లాడారు. ఇతర శాఖల అధికారులను సమన్వయం చేసుకుంటూ అక్రమ మద్యాన్ని పూర్తిస్థాయిలో నివారించాలని సూచించారు. గంజాయి రవాణా మార్గాలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. తరచూ నేరాలకు పాల్పడుతున్న నిందితులను బైండోవర్ చేయాలని చెప్పారు. నాటుసారా ప్రభావిత ప్రాంతాలను గుర్తించి పూర్తిస్థాయిలో నిర్మూలించాలన్నారు. సారా తయారీ, రవాణా, అమ్మకందార్లపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే పీడీ యాక్ట్ నమోదు చేయాలని ఆదేశించారు. అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జల్ ప్రహార్ విన్యాసాలు

సింధియా: భారత నావికాదళానికి సంబంధించి ద్వివార్షిక ఉమ్మడి వ్యాయామం జల్ ప్రహార్ విశాఖ తీరంలో కొనసాగుతోంది. ఈ నెల 22న ఈ కార్యక్రమం ప్రారంభం కాగా.. గురువారం వరకు విశాఖ హార్బర్‌లో జరుగుతుంది. ఈ నెల 27 నుంచి 31వ తేదీ వరకు సముద్రంలో విన్యాసాలు నిర్వహిస్తారు.

ప్రజల చేతిలో వజ్రాయుధం ఓటు

- జిల్లాలో కొత్తగా 27.762 మంది ఓటర్లు
- మొత్తం ఓటర్ల సంఖ్య 12.93 లక్షలు
- జాతీయ ఓటర్ల దినోత్సవంలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి



ఎన్టీఆర్ క్రీడామైదానంలో ముగ్గుల పోటీలను తిలకిస్తున్న కలెక్టర్, జేసీ, ఎస్పీ



ఓటును సద్వినియోగపరుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

అనకాపల్లి: ప్రజాస్వామ్య ప్రభుత్వంలో 18 సంవత్సరాలు నిండిన ప్రతీ వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకుని మరో మూడు మాసాల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి అన్నారు. స్థానిక ఎన్టీఆర్ క్రీడామైదానం, న్యూకాలనీ రోటరీ కల్యాణమండపంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు ప్రజల చేతిలో వజ్రాయుధమని, దీనికి ఎంతో శక్తి ఉందన్నారు. జిల్లాలో 27,762మంది కొత్త ఓటర్లు నమోదు చేసుకున్నట్లు చెప్పారు. కొత్తగా ఓటరుగా చేరేందుకు, మార్పులు చేర్పులకు ప్రభుత్వం మరో అవకాశం కల్పించిందన్నారు. జిల్లాలో 12 లక్షల 93 వేలమంది ఓటర్లు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటు వేసేందుకు అర్హత సాధించినట్లు ఆయన పేర్కొన్నారు. జేసీ జాహ్నవి మాట్లాడుతూ మన దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే ప్రతీ వ్యక్తి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా రాజ్యాంగంలో పొందుపర్చారని, అమెరికా వంటి దేశంలో స్వాతంత్ర్యం వచ్చిన 100 సంవత్సరాల తరువాత ప్రజలకు ఓటు హక్కు కల్పించారని వివరించారు. ఓటు వేయడాన్ని యువత బాధ్యతగా భావించాలన్నారు. ఎస్పీ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. దామోదరం సంజీవయ్య జాతీయ లా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డి.సూర్యప్రకాష్‌రావు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో చీఫ్ ఎన్నికల కమిషనర్‌కు పార్లమెంటరీ, ఎగ్జిక్యూటివ్, న్యాయపరమైన అధికారాలు ఉంటాయన్నారు. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా మన దేశంలో ప్రతి పౌరునికి 18 సంవత్సరాలు దాటిన తర్వాత ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా 85-90 సంవత్సరాలు పైబడిన వృద్ధ ఓటర్లు ఆడారి బంగారమ్మ, కొణతాల అప్పలనరసమ్మలను, దివ్యాంగులను కలెక్టర్ సత్కరించారు. డీఆర్వో బి.దయానిధి ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలను ముఖ్యఅతిథులు తిలకించారు. అసిస్టెంట్ కలెక్టర్ బి.స్మరణ్‌రాజ్, అడిషినల్ ఎస్పీ జి.విజయభాస్కర్, ఆర్డీవో చిన్నికృష్ణ, డీఎస్పీ వి.సుబ్బరాజు, వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.



దివ్యాంగులను సత్కరించిన కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి, జేసీ జాహ్నవి, ఎస్పీ మురళీకృష్ణ

ఎస్పీ కార్యాలయంలో..

ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు అత్యంత కీలక ఆయుధమని ఎస్పీ కె.వి.మురళీకృష్ణ అన్నారు. తన కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవంలో భాగంగా పోలీసు అధికారులు, సిబ్బందితో ఆయన ప్రతిజ్ఞ చేయించారు. అదనపు ఎస్పీలు బి.విజయ్‌భాస్కర్, పి.సత్యనారాయణరావు, డీటీసీ డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సీఐలు లక్ష్మణమూర్తి, చంద్రశేఖర్, పైడపునాయుడు, అప్పలనాయుడు, ఎస్ఐలు ప్రసాద్, వెంకన్న, రామారావు, నాగ కార్తీక్, రఘువర్మ, సావిత్రి, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు సీఎం జగన్ రాక



సాక్షి, విశాఖపట్నం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈ నెల 27న నగరానికి రానున్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్ ఖరారైంది. గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి శనివారం మధ్యాహ్నం 2.05 గంటలకు బయలుదేరి 3 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి హెలికాప్టర్‌లో 3.20 గంటలకు బయలుదేరి భీమిలి నియోజకవర్గం సంగివలస దరి ఎన్ఆర్ఐ కళాశాల సమీపంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. అక్కడ నుంచి రోడ్డు మార్గాన సంగివలస వద్ద ఏర్పాటుచేసిన వైఎస్సార్ సీపీ కార్యకర్తల బహిరంగ సభ సభాస్థలికి చేరుకుంటారు. 3.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బహిరంగ సభలో పాల్గొంటారు. అనంతరం సభాస్థలి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి సాయంత్రం 5.25 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు. అక్కడ నుంచి 5.35 గంటలకు విమానంలో బయలుదేరి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకుంటారు.

గణతంత్ర దినోత్సవానికి సర్వం సిద్ధం



వేడుకలకు ముస్తాబైన ఎన్టీఆర్ క్రీడా మైదానం (ఇన్‌సెట్) సిద్ధమైన వేదిక

అనకాపల్లి: ఎన్టీఆర్ క్రీడామైదానం గణతంత్ర దినోత్సవాలకు సర్వాంగ సుందరంగా ముస్తాబయింది. వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు శకటాలను సిద్ధం చేశారు. ప్రజలు వేడుకలను తిలకించేందుకు స్టేడియంలో గ్యాలరీలు ఏర్పాటు చేశారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు పతాకావిష్కరణ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టి తెలిపారు. జెండా వందనం అనంతరం జిల్లా ప్రగతిపై సందేశం, వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన ఉంటుందని, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించనున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థలకు ప్రతిభా పురస్కారాల ప్రదానం, వివిధ శాఖల వారు ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన, లబ్ధిదారులకు ఉపకరణాలు, రుణాల పంపిణీ వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

సీఎం జగన్ సభకు ముమ్మరంగా ఏర్పాట్లు



ఏర్పాట్లను పరిశీలిస్తున్న వైఎస్సార్‌సీపీ రీజనల్ కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, మంత్రి బొత్స సత్యనారాయణ, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



సిద్ధం అవుతున్న సభా ప్రాంగణం

తగరపువలస: సంగివలస వద్ద ఈ నెల 27న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రకు చెందిన వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గృహ సారథులతో సమావేశం కానున్నారు. ఇందుకు సంబంధించిన మూడు రోజులుగా ఏర్పాట్లు జరుగుతున్నాయి. వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర రీజినల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు, సీఎం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, ఎమ్మెల్సీ తలశిల రఘురాం, విజయనగరం జెడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు తదితరులు గురువారం సాయంత్రం సభ ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ ఎయిర్‌పోర్టు నుంచి హెలికాప్టర్‌లో సంగివలస హెలీప్యాడ్‌కు చేరుకున్న దగ్గర నుంచి సభా స్థలానికి చేరుకోవడం, బహిరంగ సభ తర్వాత తిరిగి హెలీప్యాడ్‌కు చేరుకోవడం వంటి అంశాల గురించి కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్ వర్మ, నగర పోలీస్ కమిషనర్ రవిశంకర్, డీసీపీలు కంచిలి శ్రీనివాసరావు, కొండపు ఆనంద్‌రెడ్డిలతో మాట్లాడి తెలుసుకున్నారు. సభ జరిగే సమయంలో జాతీయ రహదారిపై రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా వాహనాల పార్కింగ్ వంటి విషయాలపై చర్చించారు. సభా ప్రాంతాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు, జిల్లా అసిస్టెంట్ అగ్నిమాపకశాఖాధికారి పి.సింహాచలం, ఆర్డీవో ఎస్.భాస్కరరెడ్డి తదితరులు తమ సిబ్బందితో పరిశీలించారు. విజయనగరం జిల్లా గజపతినగరం ఎమ్మెల్యే బొత్స అప్పలనరసయ్య సంగివలస వచ్చారు. మరొక వైపు బహిరంగ సభ జరుగుతున్న ప్రదేశంతో పాటు చుట్టుపక్కల రహదారులపై విద్యుద్దీపాలు, పెయింటింగ్ పనులు పునరుద్ధరించారు. పార్కింగ్ స్థలాలకు రాకపోకలకు సంబంధించి గ్రావెల్‌తో మార్గాలు ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడి పనులను పార్టీ రీజినల్ యూత్ కోఆర్డినేటర్ ముత్తంశెట్టి శివనందీష్, ప్రజాప్రతినిధులు దాట్ల పెదబాబు, ఎలమంచిలి సూర్యనారాయణ, అక్కరమాని రామునాయుడు, దంతులూరి వాసురాజు, గాడు వెంకటప్పడు, నాయకులు అక్కరమాని మంగరాజు, జీరు వెంకటరెడ్డి, బోని బంగారునాయుడు, బింగి హరికిరణ్‌రెడ్డి, చిప్పాడ వెంకటేష్ తదితరులు పర్యవేక్షిస్తున్నారు. రాష్ట్ర కార్యకర్తల సమన్వయకర్త పుత్తా ప్రతాప్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొండా రాజీవ్‌గాంధీ, రాష్ట్ర అదనపు కార్యదర్శి రవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏపీఈఆర్‌సీ విచారణకు ఏర్పాట్లు

- విశాఖ సర్కిల్ పరిధిలో 7 చోట్ల విచారణకు పాల్గొనే అవకాశం



విచారణ ఏర్పాట్లు పరిశీలిస్తున్న ఎస్ఈ మహేంద్రనాథ్

సాక్షి, విశాఖపట్నం : రాష్ట్రంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ పంపిణీ సంస్థలు అమలు చేయనున్న వార్షిక ఆదాయ అవసరాల నివేదికపై ఏపీఈఆర్‌సీ ఈ నెల 29 నుంచి 4 రోజుల పాటు విశాఖ వేదికగా బహిరంగ విచారణ నిర్వహిస్తోందని విశాఖ సర్కిల్ ఎస్ఈ మహేంద్రనాథ్ తెలిపారు. సర్కిల్ పరిధిలో ఏడు చోట్ల విచారణకు పాల్గొనేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. విద్యుత్ శాఖ భవన్‌లోని విశాఖపట్నం ఆపరేషన్ సర్కిల్ కార్యాలయం ఎస్ఈ ఆఫీస్, జోన్-1 ఈఈ కార్యాలయంతో పాటు కంచరపాలెంలోని జోన్-2 ఈఈ కార్యాలయం, మధురవాడలోని జోన్-3 ఈఈ కార్యాలయం, గవరపాలెంలోని అనకాపల్లి ఈఈ కార్యాలయం, కశింకోటలోని ఈఈ కార్యాలయం, పెదబొడ్డేపల్లిలోని నర్సీపట్నం ఈఈ కార్యాలయం, కొత్త పాడేరులోని పాడేరు ఈఈ కార్యాలయం నుంచి విచారణకు పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లపై మాక్ హియరింగ్ నిర్వహించామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రతి రోజూ ఇప్పటికే ఏపీఈఆర్‌సీ వద్ద ముందుగా నమోదు చేసుకున్న వారి అభిప్రాయాలు తీసుకుంటారన్నారు. అనంతరం పేర్లు నమోదు చేసుకోని వారి నుంచి కూడా ఈఆర్సీ అనుమతితో అభిప్రాయాలు తెలియజేయవచ్చని తెలిపారు.

ఈపీడీసీఎల్ సర్కిల్స్‌కు అవార్డులు

సాక్షి, విశాఖపట్నం : ఏపీఈపీడీసీఎల్‌లో నిర్వహించే గణతంత్ర దినోత్సవం సందర్భంగా డిస్కమ్ పరిధిలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తున్న సెక్షన్లు, అధికారులు, సిబ్బందికి మెరిటోరియస్ సర్టిఫికెట్స్ ప్రదానం చేయనున్నామని సీఎండీ పృథ్వీతేజ ఇమ్మడి వెల్లడించారు. ఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో వేడుకలు నిర్వహిస్తామన్నారు. బెస్ట్ ఆపరేషన్ సెక్షన్‌గా శ్రీకాకుళం సర్కిల్ పరిధిలోని సారవకోట, విజయనగరంలోని జామి, విశాఖలోని అనకాపల్లి డీ-2, రాజమహేంద్రవరంలోని మురమండ, ఏలూరు సర్కిల్‌లోని పెదపాడు ఎంపిక చేశామన్నారు. బెస్ట్ ఆపరేషన్ సబ్ డివిజన్‌గా నరసన్నపేట, రాజాం, నర్సీపట్నం రూరల్, కాకినాడ రూరల్, కొవ్వూరు సబ్‌డివిజన్లు, బెస్ట్ ఆపరేషన్ డివిజన్లగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి, విశాఖ జిల్లా జోన్-1 కార్యాలయం ఎంపిక చేశామని తెలిపారు. అదేవిధంగా బెస్ట్ ఈఆర్వోగా గాజువాక, ఏలూరులోని పాలకొల్లు, బెస్ట్ కన్‌స్ట్రక్షన్ డివిజన్‌గా ఏలూరుకి అవార్డులు అందజేస్తున్నామన్నారు. బెస్ట్ ఎంఅండ్‌పీ డివిజన్‌గా రాజమహేంద్రవరం, బెస్ట్ ట్రాన్స్‌ఫార్మర్స్ డివిజన్‌గా శ్రీకాకుళం, బెస్ట్ డీపీఈ డివిజన్‌గా విశాఖపట్నం, బెస్ట్ క్వాలిటీ కంట్రోల్‌గా రాజమహేంద్రవరం అవార్డులు అందుకోనున్నాయి. వీటితో పాటు వివిధ విభాగాల్లో అత్యుత్తమంగా విధులు నిర్వర్తిస్తున్న అధికారులు, సిబ్బందికి కూడా మెరిటోరియస్ సర్టిఫికెట్స్ అందజేస్తున్నామని సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి తెలిపారు.



సచివాలయ వ్యవస్థతో ప్రగతిబాటలో పల్లెలు

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు IIలో

బడుగు బతుకులకు 'ఆసరా'

- జిల్లాలో 3,63,499 మంది అక్కచెల్లెమ్మలకు లబ్ధి
- నాలుగు విడతల్లో రూ.1092.94 కోట్లు జమ

తుమ్మపాల: డ్వాక్రా మహిళలకు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం కొండంత అండగా నిలిచింది. ప్రజా సంకల్పయాత్రలో టీడీపీ ప్రభుత్వంలో మోసపోయిన డ్వాక్రా మహిళలు ఆవేదన చూసిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికల నాటికి డ్వాక్రా మహిళలకు బ్యాంకుల్లో ఉన్న రుణాలను చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వైఎస్సార్ ఆసరా పథకంలో నాలుగు విడతలుగా నేరుగా మహిళల ఖాతాల్లోనే నగదును జమ చేశారు. దీంతో లబ్ధిదారులు ప్రియతమ ముఖ్యమంత్రికి నీరాజనం పడుతున్నారు. ప్రతి పల్లెలోను వైఎస్సార్ ఆసరా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

నాడు మోసం.. నేడు మోదం

జిల్లాలో 34,944 డ్వాక్రా గ్రూపులకు చెందిన 3,63,479 మంది మహిళలు చంద్రబాబు హామీతో బ్యాంకుల్లో రుణాలు చెల్లించకుండా మోసపోయారు. నాలుగో విడతతో కలిపి రూ.1092.94 కోట్లను వైఎస్ జగన్ ప్రభుత్వం జమ చేసింది. ఏడాదికి దాదాపు రూ.270 కోట్లు పైచిలుకు సొమ్మును నేరుగా లబ్ధిదారుల ఖాతాలకు చెల్లించడంతో మహిళలు వివిధ రకాలుగా ఆర్థిక భరోసా పొందారు. అత్యధికంగా పాయకరావుపేట నియోజకవర్గంలో రూ.212 కోట్లను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు చెందిన మహిళలకు ప్రభుత్వం అందించింది. మిగిలిన నియోజకవర్గాల మహిళలకు అదే స్థాయిలో నగదు జమ చేయడంతో వారంతా వివిధ వృత్తులు, వ్యాపారాలు చేసుకుని కుటుంబాలను సంతోషంగా పోషించుకుంటున్నారు.

నాలుగు విడతల్లో జమ చేసిన ఆసరా సొమ్ము రూ.1092.94 కోట్లు

మొదటి విడత	- రూ.270.54 కోట్లు
రెండవ విడత	- రూ.274.16 కోట్లు
మూడవ విడత	- రూ.274.68 కోట్లు
నాల్గవ విడత	- రూ.273.56 కోట్లు

నియోజకవర్గాల వారీగా వివరాలు

నియోజకవర్గం	డ్వాక్రా సంఘాలు	మహిళలు	మొత్తం నగదు (రూ.కోట్లలో)
అనకాపల్లి	4,644	46,947	147.80
చోడవరం	5,745	61,285	165.48
మాడుగుల	4,887	51,474	135.64
నర్సీపట్నం	5,230	55,998	158.36
పాయకరావుపేట	6,570	66,890	212.70
పెందుర్తి	2,614	27,514	105.60
యలమంచిలి	5,254	53,371	167.36
మొత్తం	34,944	3,63,479	1092.94



అతివల ఆనందోత్సాహాలు

వ్యాపారాభివృద్ధికి తోడుగా...



మాది శ్రీసాయి దుర్గా ఎస్‌హెచ్‌జీ-1 గ్రూపు. మాకు 2019 కాలానికి బ్యాంక్‌లో ఉన్న డ్వాక్రా రుణం రూ.2,54,072లను సీఎం జగన్ మాఫీ చేశారు. ప్రతీ ఏడాది మా గ్రూపులో గల పది మంది సభ్యులకు ఒక్కొక్కరికి రూ.6300ల చొప్పున బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతున్నాయి. ఆసరా సొమ్మును పెట్టుబడిగా ఉపయోగించుకొని ఇంటి వద్దనే కిరాణా షాపు పెట్టుకొని వ్యాపారాన్ని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. ప్రస్తుతం నాలుగో విడత ఆసరా సొమ్మును మంజూరు చేయడం ఆనందంగా ఉంది.

-నూరిశెట్టి శాంతి, చౌడువాడ గ్రామం, కె.కోటపాడు మండలం

నెలాఖరు వరకు వారోత్సవాలు



అన్ని మండలాలు, గ్రామాల్లో వైఎస్సార్ ఆసరా నగదును డ్వాక్రా సంఘాల ద్వారా రుణాలు పొందిన మహిళలకు అందిస్తున్నాం. రాష్ట్ర ప్రభుత్వం నాలుగు విడతలుగా లబ్ధిదారులకు రుణ మొత్తాన్ని చెల్లించింది. ఈ నెల 23 నుంచి వారోత్సవాలను నిర్వహిస్తున్నాం. నెలాఖరు వరకు ఈ వేడుకలు జరుగుతాయి.

-శచీదేవి, డీఆర్‌డీఏ పీడీ

సచివాలయ వ్యవస్థతో ప్రగతిబాటలో పల్లెలు



చీడికాడ, కొండవీధి తారురోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న డిప్యూటీ సీఎం బూడి



ఎంపీయూపీ పాఠశాలలో నాడు–నేడు పనుల శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న బూడి

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు
- చీడికాడలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు

చీడికాడ : జగనన్న సారథ్యంలో ఆమల్లోకి వచ్చిన సచివాలయ వ్యవస్థతో పల్లెలు ప్రగతిబాటలో నడుస్తున్నాయని అందుకు నిదర్శనమే పుట్టి పెరిగిన గ్రామంలోనే అన్ని రకాలు సేవలు అందించడమేనని డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఆయన పర్యటించారు. చీడికాడలో రూ.9.93 కోట్లతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఆయనకు గ్రామ పొలిమేర నుంచి కోలాటం, తీన్మారు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. నాడు–నేడులో ఎంపీపీ, ఎంపీయూపి, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రూ.1.19 కోట్లతో పూర్తి చేసిన పనుల శిలాఫలకాలు ఆవిష్కరించారు. రూ.1.80 కోట్లతో 4 కిలోమీటర్ల మేర చీడికాడ, కొండవీధి వరకు నిర్మించిన తారురోడ్డు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.రూ.90 లక్షలతో చీడికాడ, శిరిజాం వరకు నిర్మించిన 4 కిలోమీటర్ల తారురోడ్డుకు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అలాగే రూ.1.01 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్లు, మురుగు కాల్వల నిర్మాణాన్ని, రూ.5 లక్షలతో నిర్మించిన తహసీల్దార్ కార్యాలయం ప్రహరీగోడను పరిశీలించారు. రూ 67.54 లక్షలతో చివరి దశ నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయం, ఆర్‌బీకే భవనాలు పరిశీలించి వెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.4.30 కోట్లతో చీడికాడలో(రూ.4కోట్లు), కొండవీధిలో (రూ 30లక్షలు)తో జె.జె.ఎంలో భాగంగా ఇంటింటికీ తాగు నీరు సరఫరా కోసం నిర్మిస్తున్న వాటర్ ట్యాంకులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ గతంలో ఇచ్చిన హామీ ప్రకారం చీడికాడ పంచాయతీలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గాలి సామాలమ్మ, ఎంపీపీ కురచా జయమ్మ, జెడ్పీటీసీ లాలం శారదాజానకీరాం, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, జిల్లా వైఎస్సార్‌సీపీ రైతు విభాగం అధ్యక్షుడు యర్రా అప్పారావు, జిల్లా వైఎస్సార్‌సీపీ మహిళా అధ్యక్షురాలు ఈర్లి అనురాధ, యువజన విభాగం అధ్యక్షుడు స్వామినాయుడు, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, సుంకర శ్రీను, పరువాడ మహేష్, అప్పారావు, సిమ్మెంట్‌నాయుడు, శిరికోల్ల మహేష్, బలరాం పాల్గొన్నారు.

ఏలేరు కాలువలో వ్యక్తి మృతదేహం



ఏసుప్రసాద్ మృతదేహం

కశింకోట : మండలంలోని ఉగ్గినపాలెం వద్ద ఏలేరు కాలువలో ఒక వ్యక్తి మృతదేహాన్ని పోలీసులు కనుగొన్నారు. సీఐ ఎం.వి నోద్‌బాబు గురువారం రాత్రి అందించిన వివరాలివి. మాకవరపాలెం మండలం ఎరుకువానిపాలేనికి చెందిన కొమ్మోజు ఏసుప్రసాద్(40) ఈ నెల 23న మాకవరపాలెం సంతకు వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. దీంతో భార్య వేణమ్మ భర్త గురించి బంధువుల వద్ద, ఇతర ప్రాంతాల్లో వెతకగా ఆచూకీ తెలియ లేదు. ఈ నేపథ్యంలో ఉగ్గినపాలెం వద్ద ఏలేరు కాలువలో మృతదేహం తేలిన విషయం తెలియడంతో ఆమె వచ్చి పరిశీలించగా ఆమె భర్త మృతదేహంగా గుర్తించింది. ఈ మేరకు ఆమె ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.

25 మంది బైండోవర్

మాకవరపాలెం: బెల్టుషాపు నిర్వాహకులపై బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామని నర్సీపట్నం స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ సునీల్‌కుమార్ తెలిపారు. మండలంలోని 25 మందిపై గురువారం తహసీల్దార్ ప్రసాద్ సమక్షంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిబ్బంది బైండోవర్ చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ తమ సబ్ డివిజన్ పరిధిలో మాకవరపాలెం, రోలుగుంట, కోటవురట్ల, నర్సీపట్నం మండలాల్లో 70 మంది వరకు బైండోవర్ చేసినట్టు చెప్పారు.

తులసీ తీర్థానికి భారీ ఏర్పాట్లు



పోస్టర్ విడుదల చేస్తున్న విశాఖ డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి

యలమంచిలి రూరల్ : స్వర్గీయ ఆడారి తులసీరావు జ్ఞాపకార్థం యలమంచిలి పట్టణానికి సమీపంలో ఉన్న సొంత వ్యవసాయక్షేత్రంలో వచ్చే నెల 1న తులసీ తీర్థం నిర్వహించనున్నట్టు విశాఖ డెయిరీ చైర్మన్, విశాఖ పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ పిళ్లా రమాకుమారి చెప్పారు. మొదటిసారిగా నిర్వహిస్తున్న ఈ తీర్థాన్ని భారీ ఎత్తున నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్టు వారు తెలిపారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను గురువారం సాయంత్రం యలమంచిలి తులసీనగర్‌లో తులసీరావు కుటుంబీకులు, విశాఖ డెయిరీ డైరెక్టర్లు విడుదల చేశారు. ఆడారి తులసీరావు స్వర్గస్తులై ఏడాది పూర్తయిన సందర్భంగా యలమంచిలిలో ఉన్న వ్యవసాయ క్షేత్రంలో ఉన్న తులసీ ఘాట్ వద్ద 7 అడుగుల తులసీరావు కాంస్య విగ్రహాన్ని అదేరోజు ఆవిష్కరిస్తారు. తీర్థంలో భాగంగా జిల్లా స్థాయి ఎడ్ల పందాలు, పలురకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు తులసీరావు కుటుంబీకులు చెప్పారు. ఎడ్ల పందాల్లో విజేతలకు సుమారు రూ.1.50 లక్షల నగదు బహుమతులు ఇవ్వనున్నారు. ఈ తీర్థాన్ని జయప్రదం చేయాలని నిర్వాహకులు కోరారు.

కార్యక్రమంలో తులసీరావు సతీమణి జయలక్ష్మి, విశాఖ డెయిరీ డైరెక్టర్లు గేదెల సత్యనారాయణ, రెడ్డి రామకృష్ణ, కాటమయ్య, శీరంరెడ్డి సూర్యనారాయణ, ఆడారి వెంకట్, దాడి నాయుడు, బీజీఆర్ శ్రీనివాస్, కర్రి జానకిరాం, మళ్ళ హరిబాబు, యల్లపు నాగరాజు, బొడ్డేటి సురేష్, బొడ్డేటి శివ పాల్గొన్నారు.

యువకుడిపై కేసు నమోదు

గొలుగొండ : బోద్యంకు చెందిన ముసరి శివరాజు (25) అదే గ్రామానికి చెందిన యువతిని కొట్టిన ఘటనపై కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

తప్పుడు రికార్డులతో మా భూములు అమ్మేస్తున్నారు..

- అధికారులకు సాగు రైతుల ఫిర్యాదు



విలేకరులతో మాట్లాడుతున్న సాగు రైతులు

నాతవరం: ఏళ్ల తరబడి వ్యవసాయం చేసుకుంటున్న భూములకు తప్పుడు రికార్డులు సృష్టించి విక్రయించేందుకు తప్పుడు అగ్రిమెంట్లు చేస్తున్న వారిపై సాగు రైతులు పోలీసులు, రెవెన్యూ అధికారులకు గురువారం ఫిర్యాదు చేశారు. అనంతరం భూముల్లో సాగు చేసుకునే ఎలిశెట్టి లక్ష్మితో పాటు మరి కొంత మంది విలేకరులకు ఫిర్యాదులోని వివరాలు తెలిపారు. మండలంలో అనంత పద్మనాభపురం గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వే నంబర్లు 103.121 .104.114.182.193.195 గల భూముల్లో స్థానికులు పూర్వం నుంచి వ్యవసాయం సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఇటీవల ఈ ప్రాంతంలో భూములకు ఊహించని విధంగా రేట్లు పెరగడంతో ఈ ప్రాంత భూములపై కొందరు కన్నేసారు. అనకాపల్లి గ్రామానికి చెందిన ఎం.ప్రసాద్ పాడేరు రెవెన్యూ శాఖలో ఉద్యోగం చేస్తున్న అధికారి ఎం.శ్రీను వారితో పాటు కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కలిసి తాము సాగు చేసుకునే భూములకు తప్పుడు రికార్డులు సృష్టించి వేరొకరికి విక్రయించడానికి కుట్ర చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే కొందరికి తమ భూములకు సంబంధించి అగ్రిమెంటు కూడా చేసారన్నారు. తప్పుడు రికార్డులు సృష్టించి వేరొకరికి అగ్రిమెంటు చేసిన కాగితాలు, ఆధారాలతో పోలీసులు, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కడా వారికి భూములు లేకపోయినా తప్పుడు రికార్డులు సృష్టించి ముందు అగ్రిమెంట్లు చేసి వారి వద్ద నుంచి అడ్వాన్సు రూపంలో కొంత మొత్తంలో డబ్బులు వసూలు చేశారన్నారు. క్షేత్ర స్థాయిలో రెవెన్యూ , పోలీసులు సంయుక్తంగా విచారణ చేస్తే మరిన్ని వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. అయాయక రైతులను మోసం చేసేందుకు జరుగుతున్న కుట్రను అదిలోనే ఇరు శాఖలు అధికారులు కట్టడి చేసి తమకు న్యాయం చేయాలని కోరారు.

ఈ విషయంపై ఎస్ఐ రామారావును వివరణ కోరగా అనంత పద్మనాభపురం రెవెన్యూ పరిధిలో ఈనాం భూములు ఉన్నాయన్నారు. సాగు రైతులు ఇచ్చిన ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలన చేస్తామన్నారు.

గిరిజన గ్రామాల్లో ఇంటింటికీ కుళాయిలు

- ప్రారంభించిన ప్రభుత్వ విప్ ధర్మశ్రీ
- రూ.2.36 కోట్లతో చలిసింగం రోడ్డు నిర్మాణానికి భూమిపూజ



ములకలాపల్లిలో ఇంటింటి కుళాయిని ప్రారంభించిన ధర్మశ్రీ

రావికమతం : మండలంలోని గిరిజన పంచాయతీ చీమలపాడు, ఇతర శివారు గ్రామాల్లో ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ గురువారం సుడిగాలి పర్యటన చేశారు. ములకలాపల్లి, బంగారుబందల, కడగెడ్డ, తాటిపర్తి, రాయిపాడు, పెదగరువు, కొంజుర్తి, దూకులంపాడు, పెడెంపాలెం, అజేయపురం గ్రామాల్లో రూ.కోట్లతో పూర్తయిన ఇంటింటి కుళాయిలను ఆయన ప్రారంభించారు. కుళాయి నీటిని బిందెలతో నింపి మహిళలకు భుజానికెత్తారు. చలిసింగం గ్రామస్తుల చిరకాల కోరిక అయిన ఘాట్ రోడ్డు నిర్మాణానికి రూ.2.36 కోట్లు మంజూరు కావడంతో ఆయన భూమిపూజ చేశారు. ఇచ్చిన మాట ప్రకారం పనులను పూర్తి చేయడమే కాక ఘాట్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు వచ్చిన ధర్మశ్రీకి గిరిజన నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి సంక్షేమంతో పాటు అభివృద్ధిని ఏక కాలంలో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. విద్య, వైద్యంతో పాటు స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లకు పేదరికాన్ని రూపుమాపేలా నేరుగా పేదలకే పథకాలందించి వారి స్థితిగతులను మార్చారన్నారు. ఇటువంటి ముఖ్యమంత్రిని మళ్లీ మళ్లీ గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ పైల రాజు, జెడ్పీటీసీ తలారి రమణమ్మ ఆదిమూర్తి, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మినాయుడు, డీసీఎంఎస్ డైరెక్టర్ గుమ్ముడు సత్యదేవ, మండల సచివాలయ కన్వీనర్ కంచిపాటి జగన్నాథరావు, ఆ గ్రామ సర్పంచ్ వంజరి గంగరాజు, ఎంపీటీసీ చిన్ని చినమ్మలు పాల్గొన్నారు.

సెప్టిక్‌ట్యాంకు గోతిలో పడి యువకుడి మృతి



రోదిస్తున్న కుటుంబ సభ్యులు (ఇన్‌సెట్ జగదీష్)

నక్కపల్లి : నిర్మాణంలో ఉన్న సెప్టిక్‌ట్యాంకు గోతిలో పడి యువకుడు దుర్మరణం పాలయ్యాడు. రాజయ్యపేటలో జరిగిన ఈ విషాద ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రంగాల జగదీష్ (27) గురువారం గ్రామంలో తన ఇంటికి సమీపంలో ఉన్న మరో ఇంటి వద్ద సెప్టిక్ ట్యాంకు గోతులు తీసే పనికి వెళ్లాడు. ఈ ప్రాంతమంతా ఇసుక ప్రాంతం కావడంతో కొద్దిమేర గోతులు తవ్వి రెండు పైపులు వేశారు. ఇంతలో తవ్వకాలు జరిపిన ఇసుక పెళ్లలు మూడో పైపు దింపేందుకు కిందికి దిగిన జగదీష్‌పై పడడంతో ఇసుకలో కూరుకుపోయాడు. ఊపిరి ఆడక ప్రాణాలు విడిచాడు. స్థానికులు ఇసుకలో కూరుకుపోవడాన్ని గుర్తించి కేకలు వేసి పొక్లెయిన్ సాయంతో ఇసుక పెళ్లలను తొలగించి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడికి భార్య, ఏడాదిన్నర కుమారుడు ఉన్నారు. ప్రస్తుతం భార్య ఐదునెలల గర్భిణి అని తెలిసింది. మృతుడు చికెన్ సెంటర్లో పనిచేస్తూ అప్పుడప్పుడూ సెప్టిక్‌ట్యాంకుల నిర్మాణానికి వెళ్తుంటాడు. కూలికి వెళ్లి తన భర్త తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడంటూ భార్య కన్నీరు మున్నీరుగా విలపించింది. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ విభీషణ్‌రావు తెలిపారు.

క్లుప్తంగా

ఓటర్లకు ఈవీఎంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న డీటీ భాస్కరరావు

కశింకోట: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల ద్వారా ఓటింగ్‌పై ఓటర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక 1వ ప్రాథమిక పాఠశాల, బాలికల హైస్కూళ్లలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. డిప్యూటీ తహసీల్దార్ జి.భాస్కరరావు మాట్లాడుతూ మండలంలోని 71 పోలింగ్ స్టేషన్లలో రోజుకు రెండు స్టేషన్లలో షెడ్యూల్ మేరకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. పోలింగ్ బూత్ ఆఫీసర్లు, పోలీసులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి స్పందన



మహిళను పరీక్షిస్తున్న వైద్యురాలు

అనకాపల్లి: స్థానిక మళ్ల జగన్నాథం కల్యాణమండపంలో గురువారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి స్పందన లభించింది. గవరపాలెం గౌరీపరమేశ్వరుల ఉత్సవంలో భాగంగా దివంగత కొణతాల లక్ష్మీనారాయణ, సూర్యకళ దంపతుల జ్ఞాపకార్థం ఈ శిబిరం నిర్వహించారు. గురువారం నిర్వహించిన శిబిరంలో వైద్యురాలు బ్రహ్మీ, సిబ్బంది 120 మంది రోగులను పరీక్షించి, మందులు అందజేశారు. గౌరీపరమేశ్వరుల ఆలయ కమిటీ చైర్మన్ కొణతాల సంతోష్ అప్పారావు నాయుడు, కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, కోశాధికారి కొణతాల మహాలక్ష్మినాయుడు, నూకాంబిక ఆలయ చైర్మన్ కొణతాల మురళీకృష్ణ పాల్గొన్నారు.

'వామపక్ష ఉద్యమాలకు దిక్సూచి బాలకృష్ణ'

అనకాపల్లి : వామపక్ష ఉద్యమాలకు దిక్సూచిగా ఎ.బాలకృష్ణ నిలిచిపోతారని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. గవరపాలెం రైతు భారతి హాలులో గురువారం బాలకృష్ణ సంస్మరణ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. జిల్లాలో ఏ ఉద్యమం జరిగినా ముందంజలో ఉంటూ ఆందోళనలకు ఊపిరి పోసేవారన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి వెంకటరమణ, సీపీఐ జిల్లా కన్వీనర్ పీఎస్ అజయ్‌కుమార్, సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ నర్సింగరావు, ఏపీ రైతు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు రాంబాబు, రాష్ట్ర అధ్యక్షురాలు బి.ప్రభావతి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వైఎన్ భద్రం, మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, పలువురు కమ్యూనిస్ట్ నేతలు పాల్గొన్నారు.

బెల్లం ధరలు



అనకాపల్లి మార్కెట్‌కు గురువారం 6,197 బెల్లం దిమ్మలు వచ్చాయి.

దిమ్మల రకం	కనిష్ట ధర	గరిష్ట ధర
స్పెషల్ రకం	3,640	4,760
మొదటి రకం	3,600	4,020
రెండో రకం	3,580	3,740
మూడోరకం	3,300	3,570

అనకాపల్లి సినిమాలు

గుంటూరు కారం : రాజా
గుంటూరు కారం : సత్యనారాయణ స్క్రీన్-1
హనుమాన్ : సత్యనారాయణ స్క్రీన్-2
నా సామిరంగ : షిర్డీసాయి
సైంధవ్ : పర్తిసాయి
గుంటూరు కారం(రెండు షోలు)
హనుమాన్ : వెంకటేశ్వర
నా సామిరంగ : శ్రీసత్య
హనుమాన్ : రామచంద్ర

రక్త నిల్వలు

అనకాపల్లి: ఎన్టీఆర్ వైద్యాలయ రక్తనిధి కేంద్రంలో 72 యూనిట్ల రక్తం నిల్వ ఉంది. ఏ పాజిటివ్-5 యూనిట్లు, బీ పాజిటివ్-14 యూనిట్లు, ఓ పాజిటివ్-45 యూనిట్లు, ఏబీ పాజిటివ్-5 యూనిట్లు, ఓ నెగిటివ్-2 యూనిట్లు, ఏబీ నెగిటివ్-1 యూనిట్ శుద్ధి చేసిన రక్తం నిల్వఉంది. అవసరమైన వారు వైద్యాలయం బ్లడ్‌బ్యాంకు టెక్నీషియన్ యు.లోకేష్‌ను 97036 19706 నంబరు ద్వారా సంప్రదించవచ్చు.

గ్యాస్ సమాచారం

అనకాపల్లి: ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ ద్వారా గురువారం 493 మంది గ్యాస్ బుక్ చేసుకున్నారు. గతంలో బుక్ చేసుకున్న వారిలో 461 మందికి సిలిండర్లు సరఫరా చేశారు. వివరాలకు ఇండేన్ గ్యాస్ ఏజెన్సీని 08924-223595 నంబరులో సంప్రదించవచ్చు.

మైదానానికి.. మహర్దశ

మనకు స్వాతంత్య్రం రావటానికి ముందు నుంచీ ఆ క్రీడా మైదానం ఎంతో ప్రశస్తి పొందింది. బ్రిటిష్ వారిని ఎదిరించేందుకు.. వారిని ఇక్కడి నుంచి తరిమి కొట్టేందుకు జాతీయ నాయకులు ఆ క్రీడా మైదానంలో రహస్య సమాలోచనలు చేసేవారని చరిత్ర స్పష్టం చేస్తోంది. నేడు ఆ మైదానంలో ఎన్నో జాతీయ క్రీడలు జరుగుతున్నాయి. స్వాతంత్య్ర, గణతంత్ర దినోత్సవం వంటి జాతీయ వేడుకలు అక్కడ ప్రతి ఏటా జరుగుతుంటాయి. అదే ఎన్టీఆర్ క్రీడా మైదానం.

- సర్వాంగసుందరంగా రూపుదిద్దుకుంటున్న ఎన్టీఆర్ క్రీడా మైదానం
- చక్కగా అభివృద్ధి చేస్తున్నారంటూ వాకర్లు, క్రీడాకారుల కితాబు



వ్యాయామం చేస్తున్న ప్రజలు



గ్యాలరీకి రంగులు వేస్తున్న కార్మికులు

అనకాపల్లి : జిల్లా కేంద్రంగా అనకాపల్లి ఏర్పడిన తర్వాత పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. దేశానికి స్వాతంత్య్రం వచ్చే సమయంలో విశాఖ జిల్లా నేతలు ఎన్టీఆర్ క్రీడా మైదానంలో సమావేశాలు నిర్వహించే వారని చరిత్ర చెబుతోంది. అలాగే దేశ అగ్రనేతలు ఇక్కడ ఎన్నో సభలు, సమావేశాలు నిర్వహించిన సందర్భాలున్నాయి. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలు ఈ మైదానంలో జరిగాయి.

జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత..

ఎన్టీఆర్ క్రీడా మైదానం సుమారు రెండెకరాల విస్తీర్ణంలో ఉంది. జిల్లా కేంద్రంగా ఏర్పడిన తర్వాత ఇక్కడ ఆగస్ట్ 15, జనవరి 26 వంటి వేడుకలు నిర్వహిస్తున్నారు. మరోసారి ఇక్కడ వేడుకలు నిర్వహించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

రూ.23 లక్షలతో అభివృద్ధి...

ఈ మైదానంలో ప్రేక్షకులు క్రీడలను వీక్షించేందుకు ఏడు గ్యాలరీలు ఏర్పాటు చేశారు. ప్రస్తుతం అవి శిథిలావవస్థకు చేరుకోవడంతో సుమారు రూ.8 లక్షలతో మరమ్మతులు, రూ.15 లక్షలతో పెయింటింగ్ పనులు చేపడుతున్నారు. మరో మూడు రోజుల్లో పనులు పూర్తి కానున్నాయి.

మహిళా క్రీడాకారుల కోసం..

దేశంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చే మహిళా క్రీడాకారులకు సుమారు రూ.75 లక్షలతో డార్మిటరీ నిర్మాణం శరవేగంగా జరుగుతోంది. గతంలో మహిళా క్రీడాకారులకు ఇక్కడ మరుగు సమస్య ఉండేది. ప్రస్తుతం డార్మిటరీ నిర్మాణంతో ఆ సమస్య తీరనుంది. మహిళల వ్యాయామశాల ఏర్పాటుకు కూడా ప్రణాళికలు సిద్ధం చేశారు.

వాకర్లు, క్రీడాకారుల కోసం..

ఈ మైదానానికి ఉదయం, సాయంత్రం వేళల్లో పెద్ద సంఖ్యలో వాకర్లు వస్తుంటారు. వాకింగ్‌తో పాటు పలు వ్యాయామాలు చేస్తారు. తెల్లవారి 4 గంటల నుంచి వాకింగ్ ప్రారంభిస్తారు. 7 గంటల తర్వాత పలువురు క్రీడాకారులు ప్రాక్టీస్ మొదలుపెడతారు. సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు వాకర్లు ఇక్కడ గడుపుతారు. వీరికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా జీవీఎంసీ అధికారులు విద్యుద్దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు వ్యాయామ పరికరాలు అందుబాటులోకి తీసుకొచ్చారు.



రంగులద్దుతున్న కూలీ



గ్యాలరీకి మరమ్మతు చేస్తున్న కూలీలు



మైదానాన్ని శుభ్రం చేస్తున్న పారిశుధ్య కార్మికురాలు

అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నాం..



ఎంపీ బీవీ సత్యవతి సహకారంతో క్రీడా మైదానంలో పలు వ్యాయామ పరికరాలు ఏర్పాటు చేశాం. గ్యాలరీలకు మరమ్మతులు, రంగులద్దే పనిలో సిబ్బంది నిమగ్నమయ్యారు. ఈ మైదానంలో రాష్ట్రస్థాయి పోటీలు జరుగుతుంటాయి. దేశంలో పలు రాష్ట్రాల నుంచి క్రీడాకారులు హాజరవుతారు. మహిళా క్రీడాకారుల టాయ్‌లెట్ల నిర్మాణానికి కృషి చేస్తున్నాం.

– ఎస్.వెంకటరమణ, జెడ్సీ

బాగా అభివృద్ధి చేశారు..



ఈ క్రీడా మైదానంలో పదేళ్లుగా వాకింగ్ చేస్తున్నా. యువత క్రీడలకు ఇక్కడికి వస్తారు. సీనియర్ సిటిజన్లు వాకింగ్ కోసం వస్తారు. ఇక్కడ వ్యాయామం చేసుకునేందుకు పలు రకాల పరికరాలు ఏర్పాటు చేశారు. రాత్రి పొద్దుపోయినా ఇక్కడ ఇబ్బంది లేదు. చక్కగా విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. ఇటీవల ఈ మైదానాన్ని బాగా అభివృద్ధి చేశారు.

– ఓంనమశ్శివాయ, వాకర్

సీఎం సభ విజయవంతానికి పిలుపు

అనకాపల్లి : భీమిలిలో జరగనున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకీరామరాజు, మండల అధ్యక్షుడు పెద్దిశెట్టి గోవింద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. మంత్రి గుడివాడ అమర్‌నాథ్ పిలుపు మేరకు నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ సారథ్యంలో జిల్లాలో పలు ప్రాంతాల నుంచి వచ్చే పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు స్థానిక రింగ్‌రోడ్డు పార్టీ కార్యాలయానికి ఈనెల 27 ఉదయం 11 గంటలకు హాజరు కావాలని తెలిపారు.

ఘనంగా నాయుడు తాత తీర్థం

కశింకోట : మండలంలోని నూతలగుంటపాలెం గ్రామంలో గురువారం సాయంత్రం నాయుడు తాత తీర్థ మహోత్సవం ఘనంగా జరిగింది. వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ ఉత్సవంలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక నేతలతో మమేకమయ్యారు. పార్టీ విజయానికి విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు. మండల సచివాలయ కన్వీనర్ కలగా గున్నయ్యనాయుడు, మండల అధ్యక్షుడు మలసాల కిషోర్, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు కరక సోమునాయుడు, వైస్ ఎంపీపీ నమ్మి మీనా, సర్పంచ్ కలిగెట్ల నూకరత్నం, నాయకులు కలిగెట్ల నాయుడు, నమ్మి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల నిరసన

అనకాపల్లి: భూహక్కు చట్టాన్ని ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు శేఖరమంత్రి సాయివెంకట లక్ష్మణ్, కార్యదర్శి సూర శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక న్యాయసముదాయం ముందు న్యాయవాదుల రిలే నిరాహార దీక్ష శిబిరం వద్ద వారు గురువారం మాట్లాడారు. ఈ చట్టం వలన సామాన్యులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి ఉందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఎంజీఎంకే కుమార్, జగదీష్, హర శ్రీనివాసరావు పాల్గొన్నారు.

స్వయం సహాయక సంఘాల మహిళల ఆనందహేల



కశింకోటలో స్వయం సహాయక సంఘాల మహిళల ఆనందోత్సాహం



అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న మలసాల భరత్‌కుమార్

- రుణమాఫీ అవగాహన కార్యక్రమంలో సీఎం జగన్‌కు ధన్యవాదాలు

కశింకోట : వైఎస్సార్ ఆసరా కింద స్వయం సహాయక సంఘాల మహిళలకు రుణమాఫీ చేసి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మాట నిలుపుకున్నారని, ఆయనకు అందరూ అండగా నిలవాలని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ కోరారు. కశింకోటలోని గవరపేట, గోవిందరావు కాలనీ, వెదురుపర్తి గ్రామాల్లో గురువారం వెలుగు ఆధ్వర్యంలో రుణమాఫీపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు రుణమాఫీ నగదును సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాధించడానికి కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో సంపూర్ణ మద్దతు అందించాలని కోరారు. తాను అందరికీ అండగా ఉంటానని, ఏ కష్టం



వెదురుపర్తిలో మాట్లాడుతున్న విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు

వచ్చినా ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. విశాఖ డెయిరీ డైరెక్టర్ మలసాల రమణారావు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి కావడానికి, నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయం సాధించడానికి అందరూ సంపూర్ణ సహకారం అందించాలని కోరారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మళ్ల బుల్లిబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మాటకు కట్టుబడి స్వయం సహాయక సంఘాలకు ఆర్థిక ఇబ్బందులను లెక్క చేయకుండా రుణమాఫీ చేశారని, ఆయనకు కృతజ్ఞతలన్నారు. అలాగే కశింకోట-వెదురుపర్తి రోడ్డును మంత్రి గుడివాడ అమర్‌నాథ్ ప్రత్యేక శ్రద్ధతో పునరుద్ధరించి ప్రజల ఇబ్బందులు తొలగించారన్నారు. ఈ విషయాలను దృష్టిలో ఉంచుకుని రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయానికి అంతా దోహదపడాలన్నారు.

స్వయం సహాయక సంఘాల ఆనందోత్సాహం..

స్వయం సహాయక సంఘాలకు రుణ మాఫీ చేసినందుకు మహిళలు ఈ సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద మనస్సుతో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ పెంటకోట లక్ష్మి, సర్పంచ్ మంత్రి జయరజని, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు మంత్రి పీటర్ వైజ్‌మెన్, వెదురుపర్తి సర్పంచ్ అరుణ, పంచాయతీ కార్యదర్శి రమేష్, వెలుగు ఏపీఎం ఎస్.శ్రీనివాసరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శక్తివంతమైన ఆయుధం ఓటు

అనకాపల్లి : అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన మన దేశంలో అందరికీ లభించిన శక్తివంతమైన ఆయుధం ఓటు హక్కు అని ఏపీఐడబ్ల్యుఏ చైర్మన్ దంతులూరి దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటనలో జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. దేశ భవిష్యత్తుని నిర్ణయించేది ఓటు మాత్రమే అన్నారు. నాయకత్వం వహించడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు.

ఓటు ప్రాధాన్యతపై అవగాహన..

కశింకోట : కశింకోటలోని డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం విద్యార్థులు ఓటర్స్ డే ఆంగ్ల అక్షర రూపంలో కూర్చుని విన్యాసం చేశారు. ఇది ఆహూతులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా హెచ్ఎం ఎంఆర్‌వీ అప్పారావు



కశింకోట డీపీఎన్ జెడ్పీ హైస్కూల్లో ఓటర్స్ డే ఆంగ్ల అక్షర రూపంలో విద్యార్థుల విన్యాసం

ఓటు ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించి ప్రమాణం చేయించారు. అమ్ముకోకు ఓటు –తెచ్చుకోకు చేటు.. ఓటు అమ్ముకుని భవిష్యత్ తాకట్టు పెట్టొద్దు.. అంటూ విద్యార్థులు నినాదాలతో ప్రదర్శన చేశారు. పీడీ వి. ప్రభాకరరావు, ఉపాధ్యాయులు ఆచంట నాగేశ్వరరావు, ఆచంట రవి, బి. అప్పారావు, సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

దివ్యాంగుల కోసం ర్యాంపులు నిర్మించాలి

అనకాపల్లి : జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో దివ్యాంగులు ఓటుహక్కు వినియోగించుకునేందుకు ర్యాంపులు నిర్మించాలని విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ సంఘం వ్యవస్థాపకుడు పాత్రుపల్లి వీరుయాదవ్ అన్నారు. జాతీయ ఓటరు దినోత్సవంలో భాగంగా గురువారం త్రిచక్ర వాహనాలపై దివ్యాంగులు ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పోలింగ్ బూత్ వద్ద రెండు వీల్‌చైర్లు ఏర్పాటు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్‌ను కోరారు. దివ్యాంగులందరూ తప్పనిసరిగా ఓటుహక్కు వినియోగించుకోవాలని సూచించారు. ఓటును మద్యం, నగదుకు అమ్ముకోకూడదని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సం



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న దివ్యాంగులు

ఘం కార్యదర్శి మొల్లి చంద్రశేఖర్, దివ్యాంగులు అప్పికొండ శివ, బి.దిలీప్, మంత్రి శ్రీనివాస్, యలమర్తి రవి, కాండ్రేగుల నూక అప్పారావు, సేనాపతి కనకరాజు, రెహమాన్, కిరణ్ పాల్గొన్నారు.

జాతీయ పురస్కారానికి ఎంపికైన విద్యార్థికి అభినందన

కశింకోట : కశింకోటలోని డీపీఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థి సి.హెచ్. శ్యాం విజయ్ జాతీయ ప్రతిభా పురస్కారం (ఎన్ఎంఎంఎస్)కు ఎంపికయ్యాడు. 8వ తరగతి విద్యార్థులకు గత ఏడాది ఈ పరీక్ష నిర్వహించగా, దానిలో స్కాలర్‌షిప్ పొందడానికి అర్హత సాధించాడు. ఈ మేరకు నాలుగేళ్ల పాటు ఏటా రూ.12,500 చొప్పున అతనికి స్కాలర్‌షిప్ లభించనుంది. స్కాలర్ షిప్‌కు ఎంపికైన శ్యాం విజయ్‌ను గురువారం స్కూల్లో హెచ్ఎం ఎంఆర్‌వీ అప్పారావు, ఉపాధ్యాయులు ఆచంట నాగేశ్వరరావు, రవి, ప్రభాకర్, రామారావు, ప్రసాద్, ఆనంద్, పాఠశాల కమిటీ చైర్మన్ మేరీ సుజాత తదితరులు అభినందించారు.



శ్యాం విజయ్‌ను అభినందిస్తున్న హెచ్ఎం అప్పారావు, ఉపాధ్యాయులు

నూకాంబిక సన్నిధిలో 'మలసాల'

అనకాపల్లి: గవరపాలెం నూకాంబిక అమ్మవారిని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్‌కుమార్ గురువారం కుటుంబసమేతంగా దర్శించుకున్నారు. భరత్‌కుమార్, నివేదిత దంపతులకు పాలకమండలి చైర్మన్, సభ్యులు ఘనస్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. అమ్మవారి చిత్రపటం బహూకరించి, సత్కరించారు. అనంతరం ఆలయ నిర్మాణ పనులను పరిశీలించిన ఆయన పనుల పురోగతిపై పాలకమండలి చైర్మన్ కొణతాల మురళీకృష్ణను అడిగి వివరాలు తెలుసుకున్నారు.

ఆలయ పునర్నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. అమ్మవారిని దర్శించుకున్న వారిలో మలసాల రమణరావు, ధనమ్మ దంపతులు, మలసాల కుమార్‌రాజా, గంగుపాం



అమ్మవారి సన్నిధిలో భరత్‌కుమార్ దంపతులు

నాగేశ్వరరావు ఉన్నారు. కార్యక్రమంలో ధర్మకర్తలు బుద్ద నర్సింగరావు, పీలా లక్ష్మి, కంటపల్లి శోభారాణి, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడ శివ, వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొన్నారు.

పడమటమ్మ ఆలయంలో పౌర్ణమి హోమం



పడమటమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న హోమం

కశింకోట : మండలంలోని విసన్నపేట వద్ద వెలసిన పడమటమ్మ ఆలయంలో గురువారం పౌర్ణమి సందర్భంగా హోమం నిర్వహించారు. గురువు పెనుమటి సాంబమూర్తి ఆధ్వర్యంలో విశ్వశాంతి, గ్రహశాంతి, ఆలయ అభివృద్ధికి వేద మంత్రాల నడుమ హోమం చేశారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఉత్సాహంగా హాజరై హోమంలో పాల్గొన్నారు. అనంతరం అమ్మ వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

త్వరితగతిన ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయాలి

కశింకోట : నూతన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ కార్డులు త్వరితగతిన లబ్ధిదారులకు పంపిణీ చేయడానికి చర్యలు తీసుకోవాలని మండల ప్రత్యేక అధికారి రోజారాణి ఆదేశించారు. ఎంపీడీవో వి.వి. రవికుమార్ అధ్యక్షతన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నూతన ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, కులగణనపై గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కులగణనను ఈ నెల 28లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జగనన్న ఆరోగ్య సురక్ష మలి విడత కార్యక్రమాన్ని ఈ నెల 27న పకడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు తెలిసేలా ముందుగా ప్రచారం కల్పించాలన్నారు. పీహెచ్‌సీ వైద్యాధికారులు ఎస్. తిరుపతిరావు, యు.రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీపై సమీక్షిస్తున్న ఎంపీడీవో రవికుమార్

బొజ్జన్నకొండ చరిత్రపై కరపత్రం విడుదల

తుమ్మపాల: బొజ్జన్నకొండ చరిత్రపై సిద్ధార్థ సోషల్ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షుడు బల్లా నాగభూషణం కరపత్రం విడుదల చేశారు. జాతీయ పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని దీనిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొజ్జన్నకొండ భారతీయ సాంస్కృతిక వారసత్వ సంపద అన్నారు. బుద్ధుని ఆధ్యాత్మిక కేంద్రమైన ఈ ప్రాంతాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించి అభివృద్ధికి శ్రీకారం చుట్టాయన్నారు. రూ.10 కోట్ల మేర నిధులతో అభివృద్ధి జరుగుతోందన్నారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి ఉజ్జి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు వినకోట నీలేష్‌గుప్తా, పట్నాల కృష్ణమోహన్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని పెన్షనర్ల ధర్నా

అనకాపల్లి: పెన్షనర్ల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏపీ పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు జె.జగన్నాథరావు డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట పెన్షనర్లతో కలిసి గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 11వ పీఆర్‌సీలో 2022 జనవరి 1వ తేదీ నుంచి తగ్గించిన అడిషనల్ క్వాంటమ్‌ను యథావిధిగా 70 ఏళ్లు నిండిన పెన్షనర్లకు 10 శాతం, 75 ఏళ్లు నిండిన వారికి 15 శాతాన్ని పునరుద్ధరించాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న డీఆర్ బకాయిలను విడుదల చేయాలని, 11పీఆర్‌సీలో ఎరియర్స్ తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి సీబీఎల్ఐవి.శర్మ, కోశాధికారి ఎస్.బాబూరావు పాల్గొన్నారు.

దివ్యాంగులకు రగ్గుల వితరణ

దేవరాపల్లి: స్థానిక భవిత కేంద్రంలో గురువారం దివ్యాంగ విద్యార్థులకు ఎంఈవోలు బి.పడాల్‌దాస్, వి. ఉషారాణి రగ్గులు పంపిణీ చేశారు. దేవరాపల్లికి చెందిన సిమ్మ అప్పారావు, సంతోషి దంపతులు తన సొంత నిధులతో వీటిని సమకూర్చారు. అనంతరం వీరందరికీ భోజనం ఏర్పాటు చేశారు. దాతలను ఎంఈవోలు అభినందించారు. హెచ్ఎం శ్రీనివాస్, ఉపాధ్యాయులు లక్ష్మణరావు, శ్రీదేవి, అప్పలనాయుడు పాల్గొన్నారు.

సెర్ప్ ఉద్యోగుల ఆందోళన

తుమ్మపాల: సెర్ప్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెర్ప్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు పట్టణంలోని డీఆర్‌డీఏ కార్యాలయం వద్ద గురువారం నిరసన తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ శచీదేవికి సమ్మె నోటీసు అందించారు. కార్యక్రమంలో జిల్లా యూనియన్ నాయకులు డి.నానిబాబు, శ్రీను, ఉద్యోగులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

కశింకోట: కశింకోట వారపు సంతలో గురువారం కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. కిలో ఉల్లిపాయ, టమాటా, బంగాళాదుంప, క్యాబేజీ రూ.30, వంకాయ, దొండకాయ రూ.40, క్యారెట్, బీట్‌రూట్ రూ.60, క్యాప్సికం, బీన్స్ రూ.80, చిక్కుడు రూ.120 చొప్పున వ్యాపారులు అమ్మకాలు సాగించారు.